# కర్నూలు | నంద్యాల వార్త

17 డిసెంబర్ , 2024 మంగళవారం పేజీలు 4


# ప్రజా సమస్యలను నిర్దేశిత సమయంలో పరిష్కరించండి



**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 16, ప్రభాతవార్తః**

ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమం ద్వారా వచ్చే సమస్యలను తప్పనిసరిగా నిర్దేశితలోపు పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అధికారులను అదేశించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో 13 వినతులను కమిషనర్ స్వీకరించారు. చట్టపరిధిలోని సమస్యలన్ని పరిష్కరి స్తామని ఆర్జీదారులకు కమిషనర్ హామి ఇచ్చారు. ప్రజా ఫిర్యాదుల్లో కొన్ని చింతలముని నగర నందు రహదారులు, మురుగుకాల్వలు నిర్మించాలని, పందుల సమస్యల పరిష్కరించాలని జి ప్రభావతి, బి వీరేంద్ర తదితరులు విన్నవించారు. కళావతి నగర్ నందు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్ జి బి మాధవ్ కోరారు. రాధానగర్, రేణుకానగన్ నందు డ్రైనేజి కాల్వలు నిర్మించాలని స్థానికులు శ్రావన్, ఉపేంద్రలు కోరారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ఆరోగ్య అధికారి డా కె విశ్వేశ్వర్‌రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదిప్‌కుమార్, ఆర్ ఓ జునైద్, ఎంఈ సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మీ, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సేవల్లో.. కూటమి ప్రభుత్వం

**ఆదోని,డిసెంబరు 16,ప్రభాతవార్త**

రైతులకు అవసరమైన సేవలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉటుందని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి అన్నారు. సోమవారం స్థానిక ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల్లో మండలంలో పలు గ్రామాల నుండి నియమాకమైన చైర్మన్లు,వైస్ చైర్మన్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వినియోగదారుల సంఘం తరుపున ఎన్నికైన అభ్యర్థులు రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు కృషి చేయాలన్నారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీఠ వేస్తూ ముందుకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప,బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ,తెదేపా సీనియర్ నేత ఉమాపతినాయుడు,జనసేన అసెంబ్లీ ఇంచార్ జ మల్లప్ప,టిడిపి సీనియర్ నాయకురాలు గుడిసె కృష్ణమ్మ,బిజెపి అసెంబ్లీ కోకన్వీనర్ నాగరాజుగౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్రకుమార్,నీటి సంఘాల చైర్మన్లు, సభ్యులు, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# వరి.. వర్రీ..!

- గిట్టుబాటు ధర లేక వరి రైతుల ఆందోళన
- దళారుల చేతిలో మోసపోతున్న వరి రైతులు...
- ప్రభుత్వ ధర రూ.2300
- బయట మార్కెట్‌లో రూ.1800కు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు

**దేశానికి అన్నం పెట్టే రైతన్నకు అడుగడుగునా కష్టాలు ఎదురవుతున్నాయి. వేలాది రూపాయలు ఖర్చు పెట్టి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే..**





**హాలహర్వి, డిశంబర్16, ప్రభాతవార్త;**

హాలహర్వి మండలంలోని ఎల్ఎల్‌సీ కాలువ కింద బాపురం, గూళ్యం, చింతకుంట, పచ్చారపల్లి, నిట్రవట్టి, విరుపాపురం తదితర గ్రామాల్లో దాదాపు ఆయకట్టు భూములు 1920 ఎకరాల్లో వరి పంటను రైతులు సాగుచేశారు. ఈ యేడాది సమృద్ధిగా వర్షాలు కురవడంతో తుంగభద్ర జలాశయానికి నీరు భారీగా వచ్చాయి. దీంతో ఎల్ఎల్‌సీ కాలువకు డ్యాం నుంచి సమృద్ధిగా నీరు విడుదల చేశారు. వరి పంటకు సమృద్ధిగా నీరు అందడంతో మంచి దిగుబడులు వచ్చాయి. ఎకరాకు 40 నుంచి 45 బస్తాల దిగుబడి వచ్చింది. దిగుబడులు చూసి రైతులు ఎంతో సంబరపడ్డారు. పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక పోవడంతో వరి రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి పంటకు ప్రభుత్వం ధర క్వింటాల్ రూ.2300 ఉంది. అయితే బయట మార్కెట్‌లో వ్యాపారులు మాత్రం ప్రభుత్వ ధరకు వరిధాన్యం కొనుగోలు చేయకుండా క్విటాల్ రూ.1800కు కొనుగోలు చేస్తున్నారు. కర్ణాటకలో వరి ధాన్యంకు మంచి ధర ఉండడంతో వ్యాపారులు ఇక్కడ వరిధాన్యం రూ.1800 కొనుగోలు చేసి కర్ణాటకకు తరలించి క్వింటాల్ వరి ధాన్యం రూ.2500కు అమ్ముతున్నారు. వ్యాపారులు రైతులను మోసం చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. గత యేడాది వరి ధాన్యం క్వింటాల్ రూ.3 వేలు ధర ఉండేదని రైతులు చెబుతున్నారు. ఈ యేడాది ప్రభుత్వం కేవలం రూ.2300 ధర కల్పించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.2300 కూడా వ్యాపారులు కొనుగోలు చేయకుండా రూ.1800కే కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి వరి కొనుగోలు ఏంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వమే వరి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

**వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు :** శివశంకర్, మండల వ్యవసాయ అధికారి మండలంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రస్తుతం వరి ధాన్యంకు ప్రభుత్వం ధర రూ.2300 కల్పించింది. రైతులు బయట మార్కెట్‌లో వ్యాపారులకు వరి ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దు.

## విచారణ జరిపి న్యాయం చేస్తాం..

**: ఎస్పీ బిందు మాధవ్**

**: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 93 ఫిర్యాదులు**

**కర్నూలు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**

కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు , సిఐ శివశంకర్ పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను మానవతా కోణంలో పరిష్కరించండి

**: పిజిఆర్‌యస్‌కు 187 దరఖాస్తులు**



**నంద్యాల, డిశంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కారవేదికలో స్వీకరించిన ప్రతి పిర్యాదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడముతో పాటు మానవతా కోణంలో అలోచించి పరిష్కారించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు. సోమవారము కలెక్టరేట్‌లోని పిజిఅర్‌యస్ హాలులో ప్రజాస మస్యల పరిస్కార వేదికలో సమీక్ష నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టరుతో పాటు డిఅర్ఎ రామునాయక్ జేసి విష్ణు చరణ్ స్పెషల్ డిప్యుటి కలెక్టరులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిసా ్కర వేదికలో ప్రజల సమస్యలను సావదానముగా వినిపరిసా ్కరించే దిశలో అదికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రెండు రోజుల పాటు జరిగిన కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రస్తావించిన అంశాలపై కలెక్టరు అదికారులకు దిశ నిర్దేశం చేశారు. సాగు నీటి సంఘాల ఎన్నికలు విజయవంతము చేసిన ఇరిగేషన్ రెవెన్యు అదికారులను కలెక్టరు అబినందించారు. పిజిఅర్‌యస్ ద్వారా స్వీకరించిన ప్రతి సమస్యను మానవతా కోణంలో అలోచించి గడువులోగా ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో పరిస్కారం చూపాల న్నారు. స్వీకరించిన ప్రతి పిర్యాదుకు రశీదు ఇవ్వడంతో పాటు సమస్య పరిస్కారానికి చివరి వరకు వేచి చూడకుండా గడువులోగా పరిస్కారించాలన్నారు. గడువులోపు నాన్యతగా పరిస్కరించక పోవడము వల ్లనే జిల్లా ప్రగతి కుంటుపడుతోందన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది బాద్యతతో విదులు నిర్వహించాలన్నారు. నగర వనం నగర వాటికల ఏర్పాటుకు స్థలాలను అన్వేషించాలని అర్డిఓలను అదేశించారు,. ప్రతి శాఖలో ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ ఏర్పాటుచేశామని ఇందులో చురుకైన బాద్యత కలిగిన అదికారులను నియమించామని కలెక్టరు అదికారు లను అదేశించారు. ప్రజాబివృద్ధికి సంబందించి అన్ని శాఖల సమాచారము సమీకృతం చేసి ప్రజలకు మెఓరుగైన సేవలు అందించాలన్నారు. జిల్లాలో జరిగే అన్ని శాఖల కార్యకలాపాలపై ప్రభుత్వం నిఘా పెట్టిందని ప్రభుత్వం అదేశాల మేరకు జాగ్రత్తగా పనులు చేసుకోవాలని కలెక్టరు సూచించారు. కేంద్ర ప్రభుత్వంఈ నెల 19 నుండి 24 తేది వరకు (గుడ్ గవర్నెన్సీ వీక్) సుపరిపాలన వారోత్స వాలు నిర్వహిస్తోందని ఈ మేరకు ప్రజా సర్వీసులకు సంబందించి ఎలాంటి పెండింగులేకుండా క్లియర్ చేయాలని కలెక్టరు అదాకారులను అదేశించారు. అనంతరము ఇందన పరిరక్షణ విద్యుత్అదా సంబందిత అంశాల గోడప్రతులను కలెక్టరు జేసి సంబందిత విద్యుత్అదికారులతో కలసి అవిస్కరించారు.

**పిజిఅర్‌యస్‌లో వచి ్చన వినతులో కొన్ని సమస్యలు**

డోన్ మండలంరాయదుర్గం గ్రామ కాపురస్తురాలు కావేరమ్మ తన జీవనోపాదికి గేదెలు అవులతో పాడి నిర్వహించునేందుకు రుణం మంజూరు చేయించాల్సిందిగా కోరారు. వెలుగోడు మండల కేంద్రానికి చెందిన రాజేంద్ర తాను కొన్ని సంవత్స రాల నుండి వెలుగోడు అటవీయ ప్రాంతం నుండి వెదురు బొంగులు తెచ్చుకుని బుట్టలు గంపులు తడికెలు చేసుకొని జీవనోపాది చేసుకుకొనేవాడినని ప్రస్తుతము ఫారెస్టు డిపార్మెంట్ వారు అడివిలోకి అనుమతించడము లేదని అడివిలోకి వెళ్లెందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టరుకు దరఖాస్తును సమర్పిం చారు. ఇంకా ఈకార్యక్రమంలో 187 మంది అర్జి దారులు తమ సమస్యల పరిస్కారానిక జిల్లా కలెక్టరుకు అర్జి లు సమర్పించారు.

**మా కాలేజీకి ర్యాంకులు రావాలి.. మీరు చదవాల్సిందే... చదవలేకపోతే చావండి.. మాకైతే చదివి ర్యాంకు తీసుకురావాల్సిందే.. అనే స్థాయిలో కళాశాలలో ఒత్తిడి పెరిగిపోయింది. ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యల వైపు చూస్తున్నారు. అలాంటి సంఘటన కర్నూలు లో చోటుచేసుకుంది. కర్నూలు నగర శివారులలోని చైతన్య కళాశాలలో ఒక విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసుకుంది. అయితే ప్రమాదవశాత్తు విద్యార్థిని కింద పడిందని కళాశాల యాజమాన్యం చెబుతోంది. మొదటి నుంచి కళాశాల యాజమాన్యం ఇస్తున్న పొంతన లేని సమాధానాలతో వివాదంగా మారింది. దీంతో అసలు విషయం బయటకు రాకుండా తల్లిదండ్రులను ప్రభుత్వాధికారులను మేనేజ్ చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తాయి.**

# చదువుతావా..చస్తావా..!

- ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం..?
- కర్నూలు చైతన్య కళాశాలలో సంఘటన
- ర్యాంకుల సాధన కోసం వేధింపులు..
- ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యాయత్నం..?
- కేసు మాఫీ చేసేందుకు విశ్వ ప్రయత్నాలు..?
- కళాశాలలో సీసీ ఫుటేజీ మాయం..!

**కర్నూలు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**

విద్యార్థిని కింద పడితే ఎమ్మెల్సీ చేపించకుండా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తర్వాత తల్లిదండ్రులు వచ్చిన తర్వాత వివాదంగా మారడంతో తప్పనిసరి పరిస్థితులలో కర్నూలు జనరల్ ఆస్పత్రికి తరలించి... అక్కడ మెడికో లీగల్ కేసుగా నమోదు చేయించారు. కళాశాలలో డైనింగ్ హాల్లో కింద పడడంతో దెబ్బలు తగిలాయని విద్యార్థిని తల్లిదండ్రులకు చెప్పారు. మధ్యాహ్నం మొదటి అంతస్తు నుంచి కింద పడిందని అన్నారు. తర్వాత కళ్ళు తిరిగి కింద పడింది అన్నారు. ఆ తర్వాత మొదటి అంతస్తులో గ్రిల్ లేకపోవడంతో ప్రమాదవశాత్తు కింద పడింది అన్నారు. ఇలా పొంతన లేని సమాధానాలన్నీ బయటకు రావడంతో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసుకుందని చర్చ జరుగుతుంది. సదరు వ్యవహారంలో కళాశాలలో చదువుకు సంబంధించి తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. పరీక్షల కాలం రావడంతో తలకు మించిన షెడ్యూల్ ఇచ్చి.. విపరీతమైన ఒత్తిడితో చదివించడం... మార్కులు రాకపోవడంతో అదే స్థాయిలో మందలించడం జరుగుతున్నట్లు తెలుస్తోంది. కింద పడటానికి ముందు స్టడీ అవర్లో చదువుకు సంబంధించి అక్కడి వారు మందలించినట్లు మరో కథనం వినిపిస్తోంది. అయితే స్టడీ అవర్ తర్వాత ఆ విద్యార్థిని డైనింగ్ హాల్ కు వెళ్లే ప్రయత్నంలో మొదటి అంతస్తులు గ్రిల్ లేనిచోట నుండి ఒత్తిడి తట్టుకోలేక కిందకు దూకిందా.. లేక మరేదైనా ఇతర కారణం ఉందా... అదికాక తోటి విద్యార్థులు ఏమైనా అక్కడి నుండి కిందకు తోశారా.. అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే ఈ అనుమానాలకు సమాధానం చెప్పే సీసీ ఫుటేజ్ మాయమైంది.. ఇదంతా కళాశాల నిర్వాహకులు చేసిన మాయగా విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నాయి. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ సమాధానం ఇస్తూ కళాశాల విషయంపై తమకు ప్రాథమిక సమాచారం ఉందన్నారు. ఆ విషయంపై విచారణ అనంతరం తగిన ఆధారాలతో కేసు నమోదు చేస్తామన్నారు.



**ఈ విషయంపై చైతన్య కళాశాల డీన్ మురళిని వివరణ కోరగా..**

ఇంటర్మీడియట్ బైపిసి మొదటి సంవత్సరం చదివే విద్యార్థిని కింద పడిందన్నారు. ప్రమాదవశాత్తు ఆ విద్యార్థిని కింద పడిందని ఆయన తెలిపారు. చదువుకు సంబంధించి కానీ ఇతర విషయాలకు సంబంధించి గాని ఎలాంటి ఒత్తిడి లేదని.. ఇందులో ఎలాంటి వివాదం లేదని ఆయన స్పష్టం చేశారు

## ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య..!

**బనగానపల్లె, డిసెంబర్16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల జిల్లెల్ల గ్రామానికి చెందిన వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య సోమవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సూరబోయిన ఓబులేసు కుమార్తె అరుణ కుమారి(25)ని ఎనిమిది సంవత్సరాల క్రితం రామతీర్థం గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం జరిపించారు. కాగా అరుణ కుమారికి సంవత్సరం నుండి కడుపు నొప్పితో బాధపడుతుండేదని డాక్టర్ల వద్ద చూపించిన నయంకాలేదన్నారు. అయితే అరుణ కుమారి మూడు రోజుల క్రితం అరుణ పుట్టినిల్లు అయిన రామతీర్థం గ్రామానికి వచ్చిందని ఆదివారం ఇంట్లో ఎవరులేని సమయంలో బాత్‌రూమ్‌లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. కాగా మృతురాలికి కుమార్తె ఉ ంది. ఈ మేరకు మృతురాలి తల్లి సూరబోయిన సారమ్మ ఫిరా ్యదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.



# అర్జీలను ఆన్లైన్‌లో.. రిజిష్టర్ చేయాలి

**అర్జీదారులకు తగిన ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, డిసెంబరు 16, ప్రభాతవార్త :**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు వచ్చే అర్జీలను తప్పనిసరిగా ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారు లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారం పురోగతిపై అధికారులతో సమీక్షించారు..జిల్లాలో పిజిఆర్ఎస్ కు సంబంధించి అర్జీల పరిష్కారం బాగానే ఉందని, కానీ ఇంకా మెరుగు పరుచుకోవల్సిన అవసరం ఉందన్నారు. పిజిఆర్ఎస్ కు సంబం ధించి వచ్చిన అర్జీలను రిజిస్ట్రేషన్ చేయకుండా తీసుకుంటున్నట్లు ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అలా చేయకూడదని, అర్జీలను తప్పని సరిగా ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో వచ్చే అర్జీలు అన్నీ ఆన్లైన్ లో నమోదు అయ్యేలా జిల్లా అధికారులు, ఆర్డీఓలు,



తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్ లు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీదారులకు కూర్చునేందుకు, అర్జీలు రాసుకోవడానికి వీలుగా జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీ పరిష్కారం అయిన తరువాత ఎండార్స్మెంట్ తో పాటు అందుకు సంబంధించిన విచారణ నివేదికలను కూడా వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అర్జీని సక్రమంగా పరిష్కరించకుండా క్లోజ్ చేస్తున్నారని, నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశిం చారు. అర్జీ రీఓపెన్ అయితే, తదుపరి ఉన్నతాధికారులు అర్జీ పరిష్కారంపై విచారణ చేసి నివేదికను అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అదే విధంగా అర్జీ క్లోజ్ చేసే సమయంలో సంబంధిత అర్జీదారుడితో మాట్లాడి క్లోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు తీసుకున్న తర్వాత ప్రింటెడ్ రశీదు ఇవ్వడం లేదని ఫీడ్ బ్యాక్ వచ్చిందని, రెవెన్యూ సదస్సుల్లో ప్రింటెడ్ రశీదు ఇచ్చేలా చూడాలని, అలాగే పిజిఆర్ఎస్ లో కూడా రశీదులు ఇచ్చేలా చర్యలు తీసుకో వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయి ంట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ స్టోరేజ్ లో.. పూర్తిస్థాయి నీరు

మిడుతూరు డిసెంబర్ 16 ప్రభావత వార్త: మండల కేంద్రమైన మిడుతూరు సమీపంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకును పూర్తిస్థాయిలో నీటితో నింపారు. దీంతో రాబోయే వేసవిలో గ్రామాలకు నీటి కొరత లేకుండా ఉంటుందని నిర్వాహకులు భాషా తెలిపారు. ఈ సమ్మర్ స్టోరేజ్ నుండి మండలంలోని మిడుతూరు ,చింతలపల్లి , పీరు సాహెబ్ పేట, సుంకేసుల ,జలకనూరు ,చెరకుచెర్ల ,భైరాపురం ,తిమ్మాపురం ,రోళ్లపాడు ,వీపనగండ్ల గ్రామాలకు నీరు సరఫరా చేయడం జరుగుతుంది అన్నారు.



# ప్రత్యేక అధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి



**వెలుగోడు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** వెలుగోడు మండలంలో జివిడబ్ల్యుఎస్ మరియు విఎస్‌డబ్ల్యుఎస్ విజయవాడ వారి అదేశాల మేరకు ఈనెల 17 నుంచి 20వ తేది వరకు 0-06 సంవత్సరాల వయసు గల పిల్లల కొరకు ప్రత్యేక అధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ యందు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సెంటర్‌లలో 0 నుంచి 6 సంవత్సరాల పిల్లల కోసం అధార్ నమోదు నిర్వహిస్తున్నామన్నారు. ఆయాగ్రామ పంచాయతీ గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు చిన్నారుల తల్లులకు సమాచారం అందించి అంగన్‌వాడీ సెంటర్‌లో నమోదు అయిన పిల్లవానికి అధార్ ఎన్‌రోల్ మెంట్ చేసి వందశాతం అధార్ నమోదు అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ఈక్యాంపులు 17న వెలుగోడు గ్రామ పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్‌ల 2, 3, 4, 6, 7, 08, 18 సెంటర్‌ల చిన్నారులకు 4 సెంటర్‌లలో అధార్ నమోదు చేయడం జరుగుతుందని బోయరేవుల గ్రామంలో అన్ని అంగన్‌వాడీ సెంటర్లకు 3వ కేంద్రంలో, వేల్పనూరులో అన్ని అన్ని అంగన్‌వాడీ సెంటర్‌లకు సచివాలయ-2 అవరణలో 18న వెలుగోడులోని 1, 12,14,17 కేంద్రాలకు సంబంధించి అంగన్‌వాడీ సెంటర్ 1లో మాధవరం గ్రామంలోని అన్ని అంగన్‌వాడీ సెంటర్లకు సంబంధించి గ్రామ పంచాయతీ కార్యాలయంలో, రెగడగూడురులో అన్ని అంగన్‌వాడీ సెంటర్లకు సంబంధించి అంగన్‌వాడీ సెంటర్ 3లో నిర్వహిస్తామని,19న వెలుగోడులోని అబ్బీరాజు కుంట తాండ 5,9,10, 11, 13, 15, 16,19లకు సంబంధించి అబ్బీరాజు కుంట అంగన్‌వాడీ సెంటర్‌లో, తిమ్మనపల్లె సంబంధించిన అంగన్‌వాడీ సెంటర్‌లో, అబ్బులాపురం అన్ని అంగన్‌వాడీ సెంటర్లకు సచివాలయంలో, 20న గుంతకందాల సచివాలయంలో, వేల్పనూరులో అంగన్‌వాడీ సెంటర్లకు సచివాలయం-2లో మోత్కూరులోని అంగన్‌వాడీ సెంటర్లకు అంగన్‌వాడీ 1వ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈక్యాంపులో అధార్ అపరేటర్లుగా గుంతకందాల డిజిటల్ అసిసె ్టంట్ మల్లిఖార్జున సెల్‌నం.9052409767, మోత్కూరు డిజిటల్ అసిసె ్టంట్ నాగేంద్రబాబు 8309583420, వేల్పనూరు డిజిటల్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌రావు 9160445480 ఈక్యాంపులు వీరి ద్వారా నిర్వహించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉపాధి కూలీలు వలసలు వెళ్లకుండ పనులు కల్పించాలి

:- ఎంపిడిఓ అల్లాబకాష్



**చిప్పగిరి,డిసెంబరు 16,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో ఉపాధి కూలీలు వలసలు వెళ్లకుండ ప్రతి కూలీకి ఉపాధి పని కచ్చితంగా కల్పించాలని ఎంపిడిఓ అల్లాబకాష్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన చిప్పగిరి ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి హామీ ఏపిఓ జుబేర్ అహ్మద్ ఆద్వర్యంలో మండలంలోని టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ అల్లాబకాష్ మాట్లాడుతూ గ్రామాల్లో వలసలు వెళ్లకుండ పనులు కల్పించాల్సిన భాద్యత,పనులను గుర్తించాల్సిన భాద్యత ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉందన్నారు. ఉపాధి పనులు కల్పించే విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఫీల్డ్ అసిస్టెంట్లపై కఠిన చర్యలు తప్పవన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల్లో కూలీలకు అవగాహన కల్పించి వలసలు వెళ్లకుండ సూచనలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిఒక్కరు విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఏలు అంజి,మారుతి,ఎఫ్‌ఏలు రాధాకృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ హాస్టళ్లు ప్రారంభం



**తుగ్గలి,డిసెంబరు 16,ప్రభాతవార్త :** తుగ్గలి మండలంలో ఏడు సీజనల్ హాస్టళ్లు మంజూరు కావడం జరిగిందని మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఆయన మండల పరిధిలోని కోతికొండ గ్రామంలో పాఠశాల విద్యార్థులతో కలిసి టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఎద్దులదొడ్డి శ్రీనివాస్‌గౌడ్‌లు సీజనల్ హాస్టల్‌ను ప్రారంభించారు. అలాగే జొన్నగిరి గ్రామంలో రెండు సీజనల్ హాస్టళ్లను ఆ గ్రామ సర్పంచ్ ఓబులేసు,టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు బాలన్న,యువ, నాయకుడు మిద్దె వెంకటేష్,విద్యాకమిటీ చైర్మన్ మిద్దె రవికుమార్ ప్రారంభించారు. జి ఎర్రగుడి గ్రామంలో రెండు సీజనల్ హాస్టళ్లను ఆ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటస్వామి ప్రారంభించారు. చెన్నంపల్లి గ్రామంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు మాభాష,రాజేంద్రగౌడ్,కోటేశ్వర్‌గౌడ్‌లు విద్యార్థులతో కలిసి సీజనల్ హాస్టళ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ జీవనోపాధి కోసం ఆయా కాలాల్లో వివిధ ప్రాంతాలకు వలస వెళ్లే కుటుంబాల పిల్లలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థుల భవిష్యత్తు ఆగం కాకుండ ప్రభుత్వ పాఠశాలలో సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేసి వారికి విద్యను అందచేయడంతో పాటు మూడు పూటల ఆహారం అందించి అన్ని వస్తువులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోరారు. టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి సిఎం చంద్రబాబు ప్రభుత్వం పెద్దపీఠ వేసిందని,చదువుకునే పిల్లలపై ఎటువంటి ఇబ్బందులు కలుగకుండ జీవనోపాధి కోసం వెళ్లే వారి తల్లిదండ్రులకు పిల్లలు భారం కాకుండ వారి ఆలనాపాలనకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండ ప్రభుత్వమే అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోతికొండ గ్రామంలో అయ్యన్న,పెద్దయ్య,పెండేకల్ చాంద్‌భాషా, మామిళ్లకుంట ఎడవల్లి తిమ్మప్పతో పాటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుక్కెడు..తాగునీరు అందించండి మహాప్రభో..!



**ఆలూరు,డిసెంబరు 16,ప్రభాతవార్త :** ఆలూరు నిఇయోజక వర్గలోని హోళగుంద మండల పరిధిలో ఉన్న సమ్మతగేరి వాటర్ స్కీం నుండి ఎల్లార్తి, చిన్నహ్యాట, పెద్దహ్యాట, బిజి హళ్లి,కోగిలతోట, సమ్మతగేరి, మూగమాను గుంది గ్రామాల ప్రజలకు గుక్కెడు తాగునీరు అందించండి మహాప్రభో అంటూ ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ మల్లికార్జునను వైకాపా యువ నాయకులు ఎస్‌కె గిరి కోరారు. సోమవారం గత వారం రోజుల నుండి హోళగుంద మండల పరిధిలోని ఆయా గ్రామాలకు తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సమ్మతగేరి వాటర్ స్కీం ద్వారా ఆయా గ్రామాలకు నీరు వదిలే కార్మికులకు గత 12నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదని కార్మికులు బంద్‌లోకి వెళ్లారన్నారు. గుక్కెడు తాగునీటి కోసం ఆయా గ్రామాల మహిళలు,చిన్నారలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే పెద్దహ్యాట గ్రామంలో కలుషిత నీరు వదులుతున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నీరు తాగి గ్రామస్తులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. కావున సంబంధిత అధికారులు ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని కలుషితం లేని శుద్ధమైన తాగునీరు అందించాలని వారు డిఈకి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధలింగ,అంజనప్ప,శీను తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజాసమస్యల కోసం పోరాడే సిపిఎం పార్టీకి విరివిగా విరాళాలు ఇవ్వండి

:- సిపిఎం పార్టీ ఆలూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి పి హనుమంతు

**ఆలూరు,డిసెంబరు 16,ప్రభాతవార్త :** నిత్యం ప్రజాసమస్యల కోసం పోరాడే సిపిఎం పార్టీకి విరివిగా విరాళాలు ఇచ్చి సహకరించాలని సిపిఎం పార్టీ ఆలూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి పి హనుమంతు,సీనియర్ నాయకులు కెపి నారాయణస్వామిలు అన్నారు. సోమవారం ఆలూరు పట్టణంలో సిపిఎం పార్టీ ఆలూరు ప్రాంతీయ కమిటీ ఆద్వర్యంలో ప్రజలతో విరాళాలు సేకరించారు. ఆలూరు ప్రాంతంలో సిపిఎం పార్టీ అన్ని తరగతుల ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. ప్రధానంగా తాగునీటి సమస్య పరిష్కారం కోసం వేదావతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని భూములు కోల్పోయిన రైతాంగానికి న్యాయమైన పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు. అలాగే విద్యార్థులు,యువజనులు,కార్మికులు,మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిత్యం సిపిఎం పార్టీ పోరాడుతుందన్నారు. ఈ నెల 29,30వ తేదీల్లో ఎమ్మిగనూరు పట్టణంలో జిల్లా మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఆలూరు ప్రాంతంలో 2025లో సిపిఎం పార్టీ నిర్వహించబోయే ప్రజా ఉద్యమాలకు అన్ని తరగతుల ప్రజలు ఆర్థిక సహాయం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు షాకీర్, వెంకటేష్,ఈరన్న,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు చేపట్టడంపై హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు

**నంద్యాల హాస్పటల్ 16,ప్రభాతవార్త:** పట్టణంలోని నందమూరినగర్ నందు రోడ్డు లేక ముళ్ళకంపలు పెరిగిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో స్పంధించిన ఆయన సోమవారం వార్డు ఇన్‌చార్జ్ తాటికొండ బుగ్గరాముడుతో కలిసి అభివృద్ధి పనులు చేపట్టారు. సమీపంలో చర్చి ఉండడంతో అక్కడికి వెళ్ళేందుకు తేళ్ళు,విషసర్పాలను దాటుకుంటు వెళ్ళాల్సిన పరిస్థితి ఉండేదని, రోడ్డు పని చేపట్టడంతో స్తానికులు హర్షం వ్యక్తం చేశారు. నందమూరినగర్‌లో ఏ చిన్న సమస్య ఉన్న పరిష్కారిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు నందం బాబురావు, ఆస్టర్ సురేష్‌కుమార్, మరాఠిసూరి,స్టార్ సొసైటి నిర్వాహకులు జి.సుబ్బరాయుడు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్డివామి దగ్ధం



**చాగలమర్రి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చాగలమర్రిలోని చక్రపాణి థియోటర్ సమీపంలోని శ్రీనివాస నగర్ వద్ద నరసింహారెడ్డి అనే రైతుకు చెందిన గడ్డివామి సోమవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధం అయింది. సుమారు రూ.70 వేలు అస్తినష్టం జరిగిందని బాధితుడు నరసింహారెడ్డి తెలిపారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపుచేశారు. ఉన్నఫలంగా పశుగ్రాసం కాలిపోవడంతో బాధితుడు అందోళన చెందుతున్నాడు.

## డిసెంబరు 6న ప్రార్థన స్థలాల చట్టం అమలు చేయాలి

**హొళగుంద,డిసెంబరు 16,ప్రభాతవార్త :** డిసెంబరు 6న ప్రార్థన స్థలాల చట్టం అమలు చేయాలని ఎస్‌డిపిఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షుడు ఎఫ్ అబ్దుల్ హమీద్,ప్రధాన కార్యదర్శి ఎన్ సుభాన్,ఉపాధ్యక్షులు అబ్దుల్ రహిమాన్,సలాం,హఫీజ్,అల్లాబకాష్‌లు అన్నారు. సోమవారం ఎస్‌డిపిఐ పార్టీ జాతీయ నాయకులు,రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు హొళగుందలోని ఎస్‌డిపిఐ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబరు 6న ప్రార్థన స్థలాల చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌డిపిఐ విజయవంతంగా దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. ఈ ప్రయత్నాల ఫలితంగా మతస్థలాల వివాదాలపై పిటిషన్లను భారత సుప్రీం కోర్టు నిలిపివేసిందన్నారు. ప్రార్థన స్థలాల చట్టాన్ని అమలు చేయడానికి ఇది ఆమోదయోగ్యమైన సంకేతంగా భావించబడుతుందన్నారు. డిసెంబరు 6న మాతో కలిసిన అన్ని పార్టీ కార్యకర్తలు,మద్దతుదారులు,ప్రజలకు ఎస్‌డిపిఐ పార్టీ ధన్యవాదాలు తెలియజేస్తుందన్నారు. మనం సమానత్వం మరియు సామరస్యానికి పోరాటం చేస్తూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిపిఐ నాయకులు హరున్,భక్షి,రహంతుల్లా,షఫీ,సలాం తదితరులు పాల్గొన్నారు.

## రామళ్లకోటలో జరిగిన గొడవలకు నాకు సంబంధంలేదు-తెదేపా నాయకులు రామక్రిష్ణఆచారి

– శ్రీవనంలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలోని పచ్చరబండపై ప్రమాణం చేసి మాట్లాడిన తెదేపా నాయకులు రామక్రిష్ణఆచారి...

**వెల్దుర్తి,డిసెంబర్16,ప్రభాతవార్త:** మండలంలోని రామళ్లకోటలో గత రెండు రోజులుగా జరిగిన గొడవలకు నాకు ఎలాంటి సంబంధం లేదని గ్రామ తెదేపా నాయకులు రామక్రిష్ణఆచారి అన్నారు.గ్రామంలోని శ్రీవనంలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఆయన గ్రామపెద్దలు,ప్రజలతో కలిసి పచ్చరబండపై కూర్చొని పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రామక్రిష్ణఆచారి మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన పచ్చరబండపై ప్రమాణం చేసి దైవసాక్షిగా చెప్తున్నానని గ్రామానికి చెందిన శశి అనే అతనిపై,అతని కుటుంబంపై దాడి జరిగిన విషయంలో తన ప్రమేయం ఉందని అతను ఆరోపణలు చేశాడని అందులో ఎలాంటి వాస్తవాలు లేవన్నారు.శశి అనే వ్యక్తి తనపై తన కుటుంబసభ్యులపై గ్రామ ప్రజల ఎదుట మీడియా సాక్షిగా దుర్బాషలాడడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు.తన రాజకీయ జీవితంలో ఎందరికో సహాయం చేశానని,తన సహాయంకై వచ్చిన వారెవరైనా సరే తాను వారి పని చేసి పెట్టానన్నారు.తనకు దాడులు చేయించడం రాదన్నారు.దిగువపేటలో వేసిన సిసి రోడ్డు ఆనుకొని ఉన్న ఎస్సీకాలనీ వాసులకు అతనికి జరిగిన గొడవలను తనపై రుద్దడం సరికాదన్నారు.తనపై బురదచల్లే ప్రయత్నం మానుకోవాలని తనెంటో గ్రామ ప్రజలకు తెలుసన్నారు.అబద్దాలు చెప్పడం మానుకోవాలన్నారు.అదేవిధంగా గ్రామ ఎంపిటిసి నడిపి మద్దయ్య మాట్లాడుతూ రామక్రిష్ణఆచారి ఎదుగుదలకు ఓర్వలేక శశి అనే అతను దుష్ప్రచారం చేస్తున్నాడన్నారు.పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు కల్పించుకొని సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో గ్రామపెద్దలు రామస్వామి,మాధవస్వామి,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

**---ఈ గొడవకు రామక్రిష్ణఆచారికి ఎలాంటి సంబంధం లేదు-ఎస్సీ కాలనీవాసులు...**

తమ గ్రామంలో సిసి రోడ్డుపై తెలియకుండా పొరపాటున వచ్చిన తమ పిల్లలను కొట్టిన విషయంలో తాము శశి ఇంటి వద్దకు అడిగేందుకు వెళ్లామని ఆ సమయంలో అతను తమను గదిమి తమను కులం పేరుతో దూషించి మిమ్మల్ని వదిలిపెట్టను అని హెచ్చరించినట్లు ఎస్సీ కాలనీవాసులు వెంకటేశ్వర్లు,శ్రీనివాసులు,పుల్ల ్లయ్య,ఎల్లమ్మలు తెలిపారు.ఈ సందర్భంగా వారు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ తమ కాలనీ ప్రక్కన దిగువపేట(మంగలిపేట) ఉందని ఆ కాలనీలో శశి అనే వ్యక్తి సిసి రోడ్డు వేయించారని అది తెలియని తమ పిల్లలు రాత్రి సమయంలో బైక్ పోతుందని అక్కడి వారు చెప్పడంతో వచ్చారని దీంతో కోపోద్రిక్తులైన అక్కడి వారు తమ పిల్లలపై దాడికి దిగారన్నారు.శశి ఇంటి ప్రక్కనే ఉన్న సువర్ణ అతని పిల్లలు తమ పిల్లలపై దాడి చేసి అడిగేందుకు వెళ్లిన తమపై శశి,వారు దుర్బాషలాడారని పేర్కొన్నారు.దీంతో తాము పోలీసులను లేకపోతే తమపై మరిన్ని దాడులు జరిగి ఉండేవన్నారు.తమకు రక్షణ కల్పించాలని వారు కోరారు.ఈ గొడవకు గ్రామానికి చెందిన తెదేపా నాయకులు రామక్రిష్ణఆచారికి ఎటువంటి సంబంధం లేదని ఎస్సీ కాలనీవాసులు తెలిపారు.పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు కల్పించుకొని సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

## శిక్షణ పొందిన వారికి కుట్టుమిషన్లు పంపిణి



**కర్నూలు విద్య, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** శిక్షణ పొందిన వారికి వారి ఉపాధి కొరకు విశ్వహిందూ పరిషత్, బాల సాయిబాబా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు అందించడం జరిగింది. నగరంలోని బుధవారపేట శివాలయం వీధిలో గత 18 నెలల నుండి సేవా బస్తీలో మహిళలకు విశ్వహిందూ పరిషత్ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం నిర్వహిస్తు 15 మందికి ఉపాధి కల్పించారు. శిక్షణ పొందుతున్న తులసి, చంద్రకళ, సువర్ణ, జయలక్ష్మీ, హారిక, నాగేశ్వరమ్మ, మంజుల, నాగేశ్వరి,మాధవి, లక్ష్మీ, సుబేదా, సుస్మిత, ఉమాదేవి, కళావతి తదితరులు శిక్షణ పొంది ఉపాధి పొందుతున్నారు.

## పురాతన బావిలో పారిశుద్ధ్య పనులు పూర్తి

**కొలిమిగుండ్ల, డిసెంబర్16, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని బ్రిడ్జి దగ్గర ఉన్న సద్దల వెంగన్నబావిని గత నాలుగు రోజులుగా గ్రామ సర్పంచ్ జినుగు శివరాముడు సద్దల వెంగన్నబావిలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి పూర్తిచేసినట్లు సర్పంచ్ తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శివరాముడు మాట్లాడుతూ కొలిమిగుండ్ల ప్రజలకు చుట్టుపక్కల ఉన్న ఇళ్ల వారికి బావిలో ఎలాంటి చెడు పదార్థాలుకాని, పూజలు చేసిన పూలుకాని వేయవద్దని ఒకవేళ వేసినయెడల మళ్లీ యథాతథంగా బావిలో చెత్తాచెదారంతో నిండిపోతుందని నాలుగు రోజులు కష్టపడి బావిలోని చెత్తాచెదారాన్ని తొలగించామన్నారు. గతంలో ప్రజల దాహార్తిని తీర్చిన పురాతన బావిని మళ్లీ వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు కొలిమిగుండ్ల మండల ప్రజలు కూడా సహకరించి బావిలో ఎలాంటి చెత్తాచెదారం వేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని ముఖ్యంగా కొలిమిగుండ్ల ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని ఈ సందర్భంగా సర్పంచ్ ప్రజలను కోరారు.

## దుర్గా భోగేశ్వరుడికి మహాన్యాస రుద్రాభిషేకాలు



**గడివేముల, డిశంబర్16, ప్రభాతవార్త;** మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలో దక్షిణకాశీగా పేరుపొందిన శ్రీ దుర్గా భోగేశ్వరంలో సోమవారంనాడు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాన్యాస రుద్రాభిషేకాలు, రుద్రహోవనం తదితర విశేష పూజలు జరిగాయి. ఈ పూజల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, గిరిధర్‌శర్మ, ఆలయ ఈవో ఎల్.రామానుజన్‌శర్మ, సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై రెండు రోజుల శిక్షణ

**గడివేముల, డిశంబర్16, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేము లలోని మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఈనెల 17, 18వ తేదీల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వాసుదేవగుప్తా తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వీఆర్వోలు, సర్వేయర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, హార్టికల్చర్ అసిస్టెంట్లు, వెటర్నరీ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలకు ఈ శిక్షణ ఉంటుందన్నారు. తప్పనిసరిగా సమయపాలన పాటించి అందరూ హాజరుకావాలన్నారు.

## కుక్కల దాడిలో 9 పొట్టేళ్లు మృతి..



**పల్లెపాడు(కోసిగి), డిసెంబరు 16, ప్రభాతవార్త:** పశు సంపదలో భాగంగా గొర్రెలను, మేకలను కొనుగోలు చేసి వాటిని పెంచి విక్రయించే నేపథ్యంలో చేతికొచ్చిన పొట్టేళ్లు కుక్కల పాలయ్యాయి..దీంతో రైతు లబోదిబోమంటూ జరిగిన నష్టాన్ని అంచనా వేసుకున్నాడు..మండల పరిధిలోని పలె ్లపాడు గ్రామానికి చెందిన దేవరింటి తిమ్మారెడ్డిఅనే రైతు తన పొలంలో గొర్రెలను, పొట్టేళ్లను మేపుకుంటున్నాడు.. పొట్టేళ్లు అన్ని చేతికొచ్చాయి.. ఒక్కొదాని విలువ సుమారు రూ.25 వేల నుండి రూ.30 వేల వరకు మార్కెట్లో దర పలుకుతుండడంతో వాటిని విక్రయించేందుకు పూనుకున్నాడు.. కాగా పొలంలో ఉన్న పొట్టేళ్ల పై కొండజాతి కుక్కలు దాడి చేసి 9 పొట్టేళ్లను చంపేసాయి.. దీంతో కుక్కల దాడికి మృతి చెందిన పొట్టేళ్ల విలువ దాదాపు రెండు లక్షలరూపాయల వరకు ఉంటుందని రైతు తెలిపాడు..ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు..

## కేవికే స్టేడియంలో ఇండియన్ ప్రీమియల్ కబడ్డీ లీగ్ క్యాంపు ప్రారంభం



**ఆత్మకూరు,డిసెంబర్16,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని కేవికే స్టేడియంలో క్రీడాకారులకు అన్ని రంగాలలో ఉత్సాహం నింపుతూ ముందుకు వెళ్తున్న స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ వస్సిల్‌మున్నా సేవలు మరవలేనివి అని బుడ్డా అర్జున్ సిద్ధ శ్రీరాములు తెలిపారు. సోమవారం పట్టణంలోని కేవికే స్టేడియంలో ఇండియన్ ప్రీమియన్ కబడ్డీ లీగ్ క్యాంపు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ వస్సిల్‌మున్నా సివిల్ పూలమాల, శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సివిల్ మాట్లాడుతూ క్రీడాకారులకు మానసిక ఉల్లాసం ఇస్తూ చదువుతో పాటు జాతీయ స్థాయిలో క్రీడాకారులకు అందించే స్పోర్ట్స్ క్లబ్ సేవలు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. క్రీడాకారులకు పోలీసుశాఖ ఆద్వర్యంలో కానిస్టేబుల్ ట్రైనింగ్ ఎంపికలో సొంత నిధులతో 400ట్రాక్, 100 ట్రాక్ వేసి దానితో పాటు లాంగ్ జంపు కోసం సొంత ఇసుక వేయించామన్నారు. కబడ్డీ క్యాంపు ఈనెల 22వతేది సాయంత్రం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ వస్సిల్‌మున్నా మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి క్రీడా అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తున్నారని గుర్తు చేశారు. కబడ్డీ క్రీడలను ప్రోత్సాహించే దిశగా రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకునే దిశగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు కేవికే స్టేడియం ఇంచార్జి జూనైద్‌బాష, రైల్వేకృష్ణ, మోమిన్ హుసేన్ సాహెబ్, అంజుమాన్ కమిటి చైర్మన్ మోమిన్ ఇబ్రహీం కలిలుల్లా, 5వ వార్డు టిడిపి అధ్యక్షుడు తరుణ్‌ఖాజా, టిడిపి నియోజకవర్గ మైనార్టీ సెల్ కార్యదర్శి అసిఫ్‌బేగ్, యువ నాయకులు సాహిద్, పాన్ మహ్మద్, కబడ్డీ కోచ్ నందన వెంకటేశ్వరగౌడ్, తైక్వాండో గౌరవ అధ్యక్షులు నయాబ్, సయ్యద్ అసదుల్లా, టైగర్‌బాబు, కోకో కోచ్ మహ్మద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల భూములకు రక్షణ కల్పించడంలో రెవెన్యూ అధికారులు విఫలం

**పత్తికొండ,డిసెంబరు 16,ప్రభాతవార్త:** మాదిగలకు అసైన్‌మెంట్ కమిటీ ద్వారా కేటాయించిన భూములకు రక్షణ కల్పించడంలో రెవెన్యూ అధికారులు విఫలం చెందారని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ అన్నారు. సోమవారం ఎమ్మార్పీఎస్ఎస్ ఆద్వర్యంలో ధర్నా ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీఓ భరత్ నాయక్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిష్ణగిరి మండలం మాదాపురం గ్రామంలో మాదిగలకు కేటాయించిన అసైన్‌మెంట్ భూములకు పత్తికొండ డివిజన్ సర్వేయర్ ద్వారా హద్దులు ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాదాపురం గిడ్డయ్య మాదిగ,జిల్లా అధికార పార్టీ రామాంజనేయులు మాదిగ,ఆలూరు నియోజకవర్గ ఇంచార్ ్జ పెద్దరాజు మాదిగ,పత్తికొండ మండల అధ్యక్షుడు రంగన్న మాదిగ,వెల్దుర్తి మండల అధ్యక్షుడు మద్దిలేటి మాదిగ,తుగ్గలి మండల అధ్యక్షుడు హరి మాదిగ,ప్రభాకర్ మాదిగ,రామకొండ లక్ష్మన్న మాదిగ,ఎలీషా మాదిగ,టిఎం రాజశేఖర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు రామకృష్ణ మాదిగ,ప్రకాష్ మాదిగ,ఏసేపు మాదిగలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ధనుర్మాస పూజలు



**హొళగుంద,డిసెంబరు 16,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సోమవారం మండల ప్రజల ఆరాధ్యదైవం శ్రీ సిద్ధరామేశ్వర స్వామి సన్నిధిలో ఆలయ ధర్మకర్త రాజా పంపన్నగౌడ్ ఆద్వర్యంలో ధనుర్మాస పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి స్వామి వారి సన్నిధిలో వేదపండితుల మంత్రోచ్చరణ మద్య శివశంకర్‌గౌడ్, సిద్ధార్థ గౌడ్ స్వామి వారికి జలాభిషేకం,పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చన, బిల్వార్చన ,ఆకుపూజ వంటి విశేష పూజలు నిర్వహించి,స్వామి వారిని పెద్దఎత్తున పూలమాలతో అలంకరించారు. అలాగే ఆలయానికి వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందచేశారు.

## రోడ్డు ప్రమాదంలో రాంకొండ విఆర్‌ఓ మృతి



**తుగ్గలి,డిసెంబరు 16,ప్రభాతవార్త :** తుగ్గలి మండల పరిధిలోని పగిడిరాయి గ్రామానికి చెందిన రామకొండ గ్రామ విఆర్‌ఓ కెటి శ్రీనివాసులు(37) సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. రామకొండ విఆర్‌ఓ శ్రీనివాసులు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మద్దికెర మండలం బురుజుల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతిచెందిన విఆర్‌ఓ శ్రీనివాసులుకు భార్య,ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు. ఈ విషయంపై మద్దికెర పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వచ్చే సంక్రాంతిలోగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలి - బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్16, ప్రభాతవార్త:** వచ్చే సంక్రాంతిలోగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, బనగానపల్లెను ప్లాస్టిక్ రహితంగా, క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి చేపట్టిన నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమం అందరికి విదితమే. ఈ మేరకు నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభించిన విషయం అందరికి తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం మంత్రి క్యాంప్ కార్యాలయం నందు బీసీ ఇందిరారెడ్డి స్థానిక టీ షాప్‌ల యజమానులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బనగానపల్లెలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, గ్లాస్‌లు, ఇతర ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా పర్యావరణహితమైన క్లాత్, జ్యూట్ బ్యాగ్‌లు, పేపర్ బ్యాగ్‌లను వాడేందుకు ఇప్పటికే బనగానపల్లె కిరాణ, క్లాత్, మెడికల్ మర్చంట్స్ అసోసియేషన్ వారు, హోటల్స్, రెస్టారెంట్స్, కూరగాయల వ్యాపారులు ముందుకు వచ్చారని బీసీ ఇందిరారెడ్డి వివరించారు. అలాగే టీ షాప్‌ల యజమానులు కూడా సంక్రాంతిలోగా ప్లాస్టిక్ కవర్లకు బదులుగా పాస్కులు, స్టీల్ వస్తువులను వాడేలా ప్రోత్సహించాలని బనగానపల్లెను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని ప్రోత్సహించారు. ఇందుకు టీ షాప్ యజమానులు సానుకూలంగా స్పందించి ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, గ్లాస్‌ల వాడకాన్ని నియంత్రిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీ షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో టీడీపీ కార్యకర్త మృతి



**సిబెళగల్, డిసెంబర్16, ప్రభాతవార్త:** సిబెళగల్ మండలం ముడుమాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మల్లెపోగు మద్దిలేటి గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మద్దిలేటి సోమవారం మధ్యాహ్నం పొలంలో పనిచేస్తున్న సమయంలో ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఇది గమనించిన చుట్టుపక్కల పొలాల రైతులు మద్దిలేటిని హుటాహుటిన పెంచికలపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడన్నారు. అయితే మృతుడు మద్దిలేటి తనకున్న ఒక ఎకరం పొలంతోపాటు మూడు ఎకరాల పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసేవాడన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా పంటల్లో దిగుబడులు సరిగ్గాలేక రూ.10లక్షల వరకు అప్పులయ్యాయని తెలిపారు. అయితే మృతుడు భార్య యేసుమని మద్దిలేటి గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున చురుగా పనిచేశారని తెలియజేశారు. మృతుడికి భార్య యేసుమని, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బంధువులు కోరుతున్నారు.

## నేడు బంద్‌కు పిలుపునిచ్చిన హైందవ ఐక్య కమిటీ

**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగే అమానుష దాడులను నిరసిస్తూ హైందవ ఐక్య కమిటీ సభ్యులు నేడు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం కమిటీ సభ్యులు సత్యనారాయణ, కళ్యాణ్, మల్లికార్జున, మోహన్‌తో పాటు పలువురు సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ చంద్రశేఖర్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు చేయడమేగాక, హిందూ దేవాయాలను కూల్చివేయడాన్ని నిరసిస్తూ మంగళవారం నందికొట్కూరు పట్టణంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టనున్నామన్నారు. ఈమేరకు పట్టణ ప్రజలందరూ సహకరించి ప్రతి ఒక్కరూ కాషాయం కండువ ధరించి ఉదయం 9 గంటలకు పట్టణంలోని సుంకులమ్మ గుడి వద్దకు హాజరు కావాలని, అక్కడి నుంచి భారీ నిరసన ర్యాలీ ప్రారంభం అవుతుందన్నారు.

# పెట్రోల్‌బంకుల్లో.. తనిఖీలేవి..!

- కానరాని కనీస సౌకర్యాలు
- వాహనదారులకు తప్పని తిప్పలు



**ఆలూరు రూరల్, డిసెంబర్16, ప్రభాతవార్త:** ఆలూరులోని పెట్రోల్‌బంకుల్లో వాహనదారులకు కనీస సౌకర్యాలులేవని అధికారుల తనిఖీలు లేకపోవడం వల్లనే నిర్వాహకులు వాహనదారులకు అందించాల్సిన సేవలు అందించడంలేదు. పెట్రోల్‌బంకుల్లో ఇద్దరు వాహనదారులు ద్విచక్ర వాహనం పై వచ్చి పెట్రోల్ పోయించుకుని గాలి తక్కువగా ఉందని గాలి పెట్టమని అక్కడ పనిచేసే నిర్వాహకులను అడగ్గా గాలి మిషన్ పనిచేయడంలేదని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. పెట్రోల్‌బంకు వద్దకు పెట్రోల్ పోయించుకునేందుకు వచ్చే వాహనదారులకు ఉచితంగా తాగునీటి సౌకర్యం కల్పించాలి ఇందుకోసం పెట్రోల్‌బంకు డీలర్ ఆర్వో మిషన్, వాటర్ కూలర్, వాటర్ కనెక్షన్ ఏర్పాటు చేయాలి. ఆలూరులో ఏ పెట్రోల్‌బంకులోనైనా తాగునీటి సౌకర్యం అందుబాటులో లేకపోతే వాహనదారులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. పెట్రోల్ బంకు పేరు, సంప్రదించాల్సిన నంబంర్ రాసి పెట్రోల్‌బంకు యజమాని దానిని ప్రజలకు కనిపించేలా నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలి. దీని ద్వారా వినియోగదారులకు పెట్రోల్‌బంకు యజమాని లేదా సంబంధిత సంస్థ సంప్రదించేందుకు అవకాశం కల్పిస్తుంది. ప్రతి పెట్రోల్‌బంకు వద్ద గాలి నింపడానికి ఎయిర్ మిషన్ తప్పనిసరిగా ఇందుకోసం పెట్రోల్‌బంకు డీలర్ వాహనాల టైర్లల్లో గాలి నింపడానికి మిషన్‌ను ఏర్పాటుచేసి సిబ్బందిని నియమించాలి. ఈ వ్యక్తి డబ్బు అడగటానికి వీల్లేదు. ఈ సదుపాయం ప్రజలకు ఉచితంగా కల్పించాలి. ఒకవేళ ఈ వ్యక్తి వాహనదారులను డబ్బులు అడిగితే సంబంధిత చమురు సంస్థకు ఫిర్యాదు చేయవచ్చు. సర్వీస్ బుక్ ఖచ్చితంగా ఉండాలన్న నిబంధన ఉంది. ప్రతి పెట్రోల్‌బంకులో ఫిర్యాదు బాక్స్ ఏర్పాటు చేయాలి. కాని వీటన్నింటికి విరుద్దంగా ఆలూరులోని పె ట్రోల్‌బంకులు




నడుస్తున్నాయి. వీటిని తనిఖీ చేయాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదు. పెట్రోల్‌బంకు నిర్వాహకుల పై విధిగా తూనికల, కొలతల శాఖ అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు పర్యవేక్షించాలి . బంకుల్లో ఇంధన విక్రయాలు పారదర్శకంగా సాగేందుకు నెల నెల తనిఖీలు నిర్వహించాలి. బంకుల్లో కల్పించాల్సిన సౌకర్యాల పై వినియోగదారులు పెట్రోల్‌బంకు నిర్వాహకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. పెట్రోల్‌బంకుల్లో కనీస సౌకర్యాలులేని బంకుల పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

# విజయ పాల డెయిరీలో జరిగిన అక్రమాలను బయటకు తీస్తాం

- అవినీతి జరిగిందని తేలితే ఏవరిని వదలిపెట్టం
- భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డి పేర్లను నిలబెడతాం
- భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి

**చాగలమర్రి, డిసెంబర్ 16, ప్రభాతార్త:**

విజయ పాల డెయిరీ జరిగిన అక్రమాలను వెలికితీసి తప్పుచేసిన వారిని వదలిపెట్టబోమని ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చక్రవర్తిపల్లెలో పాల డెయిరీ ప్రసిడెంట్‌గా భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి నామినేషన్‌వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డి హయాంలో భూమా నారాయణరెడ్డి విజయ పాల డెయిరీని ఎంతో దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్లి అభివృద్ధి చేశారన్నారు. తాము కూడ వారి అడుగుజాడల్లో నడిచి విజయ పాల డెయిరీ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. కొందరు స్వార్థపరులు పాల డెయిరీ చైర్మన్ పదవి వచ్చింది అదునుగా చేసుకొని అందులో అంతులేని అక్రమాలు చేయడం జరిగిందన్నారు. అవినీతి చేసిన వారిని ఏవరిని వదలం అన్నారు. ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తాలూక అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారని అందులో భాగంగానే ఈరోజు ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లెలో రూ.400 కోట్లతో నిర్మిస్తున్న సోలార్ ప్రాజెక్టుకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. యువత ఉద్యోగాలు వచే ్చందుకు అక్క కృషిచేస్తుందన్నారు. త్వరలో మరిన్ని ప్రాజెక్టులు తాలూకకు తీసుకువచ్చి నిరుద్యోగ సమస్య తీర్చేందుకు



కృషిచేస్తామన్నారు. పాల డెయిరీ ప్రసిడెంట్‌గా నామినేషన్ వేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. నాయకులు కార్యకర్తలు భూమా అంటే తల ఎత్తుకుని తిరిగే విధంగా చేస్తామన్నారు. కొందరు స్వార్థపరుడుల పనిగట్టుకొని భూమా కుటుంబంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అనంతరం ఆయన పాలడెయిరీ ప్రసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డిక్లరేషన్ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాష, మండల కన్వీనర్ నరసింహారెడ్డి, 4వ ఎంపిటిసి ఇంచార్జీ జట్టి నాగరాజు, కొలిమి వుశేన్‌వలి, నీటి సంఘం అధ్యక్షులు జామాల రెడ్డి, షేజ్జారెడ్డి, గోపాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, నారాయణరెడ్డి, నాయకులు శేఖర్‌రెడ్డి, గురు శేఖర్‌రెడ్డి, కొలిమి షరిఫ్, గుత్తి నరసింహులు, మౌలాలి, హానిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# 20లీటర్ల నాటుసారా స్వాధీనం

సీఐ రామాంజనేయులు



**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** పట్టణంలోని నీలిషికారి కాలనీలో సోమవారం నాటుసారా విక్రయిస్తున్న జోహరా అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని నుంచి 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి అదేశాల మేరకు నీలిషికారీ కాలనీలో దాడులు నిర్వహించడంతో నాటుసారా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడుల్లో నందికొట్కూరు ఎక్సైజ్ ఎస్ఐ జఫ్రుల్లా, హెడ్‌కానిస్టేబుల్స్ కుమారి, శంకర్‌నాయక్, పద్మనాభం, కానిస్టేబుళ్లు శివన్న, మధుప్రసాద్ పాల్గొన్నారన్నారు.

# 400 కోట్ల నిధులతో ఆళ్లగడ్డ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా సోలార్ ఇండస్ట్రీ :ఎమ్మెల్యే

**నంద్యాల,డిశంబరు 16, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ...ఉయ్యాలవాడ మండలం గోవింద పల్లె గ్రామంలో సోలార్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అ ఖిలప్రియ టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లి గ్రామంలో 400 కోట్ల నిధులతో ఆళ్లగడ్డ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా సోలార్ ఇండస్ట్రీ ప్లాంటును నిర్మించడం చాలా సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు పేర్కొన్నారు..మా అమ్మ శోభనాగిరెడ్డి జయంతి నా కొడుకు వీర నాగిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ ఇండస్ట్రీ కి భూమి పూజ చేయడం అనేది చాలా సంతోషంగా ఉంది ఆళ్లగడ్డ చరిత్రలో ఇది గుర్తుండిపోయే రోజు... ఎన్నికల ముందు ప్రచారంలో భాగంగా 5000 మందికి ఉద్యోగాలు ఇప్పిస్తానని నేను హామీ ఇవ్వడం జరిగింది ఈ మాట విని చాలామంది ఎన్నో రకాలుగా అనుకున్నారు కానీ ఆరు నెలలు పూర్తి అవ్వకముందే సోలార్ ప్రాజెక్టును ఆళ్లగడ్డకు తీసుకురావడం జరిగింది



ఇందులో 300 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నారు... ఆంధ్రప్రదేశ్ అంతట శీతినిలి కంపెనీవారు పదిచోట్ల ఈ సోలార్ ప్లాంట్ నిర్మాణం కోసం సీఎం చంద్రబాబు నాయుడు లోకేష్ అన్న గారితో మాట్లాడగా ఆ పది సోలార్ ప్లాంట్లలో ఆళ్లగడ్డకు ఒకటి రావడం అనేది ఆళ్లగడ్డ నిరుద్యోగ యువతీ యువకు లకు మంచి శుభవార్త... ఆళ్లగడ్డలో జరుగుతున్న అభివృద్ధి వైసిపి నాయకులు ఎప్పుడూ మాట్లాడరు ఏమైనా అంటే గొడవలు దౌర్జన్యాలు జరుగుతున్నాయి అంటున్నారు రైతులు పండించే మంచి పంటల గురించి మాట్లాడరు ఫ్యాక్షన్ నుంచి రైతులుగా మారిన ప్రజల గురించి మాట్లాడు కేవలం ఎప్పుడు వాళ్ల స్వార్థం కోసం బురదజల్లే మాటలే మాట్లాడుతారు... రైతులకు అన్యాయం జరిగిందంటూ వైసీపీ నాయకులు కలెక్టర్ ను కలశారు అక్కడికి వెళ్లిన వారందరూ రైతుల భూముల లాక్కున్నవారు నాసిరకం సీడ్ ఇచ్చినవారు రియల్ ఎస్టేట్లో మోసం చేసిన వారే తప్ప ప్రతిపక్ష హోదా కలిగిన వారు ఎవరూ లేరు... గతంలో ఎమ్మెల్యేగా ఉన్న వైసిపి నాయకుడు ఏమి చేతకాక మీరు ఏమైనా చేసుకోండి నాకు కమిషన్ ఇస్తే చాలు అంటూ అంగన్వాడి పాలు గుడ్లు అన్నింటిలో నూ కమి షన్ తీసుకొని ఈరోజు ఏం మాట్లాడకుండా ఉన్నాడు ఏం పని పాట లేని ఒకరు ఈరోజు మీడియా ముందు కు వచ్చి మాట్లాడుతున్నారు.. ఆళ్లగడ్డ ప్రజలకు నేను చెప్పేది ఒకటే ఆళ్లగడ్డలో నిరుద్యోగ యువతీ యువకులు ఎవరు లేకుండా చూసుకుంటామని మాట ఇచ్చిన ప్రకారం హామీలన్నీ నెరవేరుస్తామని ఈ ఇండస్ట్రీ ఇక్కడకి వచ్చినందుకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయు డు గారికి మంత్రి లోకేష్ గారికి మా ధన్యవాదాలు

# పెద్దకడుబూరు రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న.. హనుమంతరెడ్డి

- నిస్వార్థ రాజకీయ నాయకుడికి అశ్రునివాళి

**పెద్దకడుబూరు, డిసెంబరు 16, ప్రభాతవార్త**



పెద్దకడుబూరు మండల రాజకీయాల్లో నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తూ అనేక పదవులు చేపట్టి పెద్దకడుబూరు మండల రాజకీయాల్లో బాపురం హనుమంతరెడ్డి చెరగని ముద్ర వేసుకుని ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని ఆయన మృతి చాలా బాధాకరమని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి,టిడిపి ఇంచార్జ రాఘవేంద్రరెడ్డి, టిడిపి అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, తిక్కారెడ్డి సోదరుడు శ్రీనివాసరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్నలు అన్నారు. సోమవారం హనుమంతరెడ్డి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపురం హనుమంతరెడ్డి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ మండల స్థాయి పదవులన్నీ చేపట్టడం ఆయన ప్రజలకు చేసిన సేవలకు నిదర్శనమన్నారు. ఆయన మృతి రాజకీయాల్లో తీరని లోటు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు. వీరితో పాటు వివిధ గ్రామాల టిడిపి,వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల,వామపక్ష నాయకులు,జర్నలిస్టు సంఘాల నాయకులు హనుమంతరెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు.

# బెల్లం విక్రయాల రికార్డులు విధిగా సమర్పించాలి

: ఎక్సైజ్ ఎస్ఐ జఫ్రుల్లా



**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** నందికొట్కూరు పట్టణంలో కిరాణం వ్యాపారులు ప్రతి 15 రోజులకు ఒకసారి బెల్లం విక్రయాలపై స్థానిక ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌లో విధిగా రికార్డులు సమర్పించాలని నందికొట్కూరు ఎక్సైజ్ పోలీసుస్టేషన్ ఎస్ఐ జఫ్రుల్లా అన్నారు. సోమవారం పట్టణంలోని బెల్లం విక్రయించే దుకాణాలను ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల అదేశాలతో ఎస్ఐతో పాటు స్టాఫ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ జఫ్రుల్లా మాట్లాడుతూ తినదగిన బెల్లంతో కొందరు నాటుసారా తయారు చేస్తున్నారని, నాటుసారా తయారీలో బెల్లందే కీలకపాత్ర కావడంతో బెల్ల ్లం నాటుసారా తయారీదారులకు చేరకుండా ఉండేందుకే వ్యాపారులను బెల్లం రికార్డులు సమర్పించాలని సూచించామన్నారు. బెల్ల ్లం విక్రయాలపై వ్యాపారులు పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో హెడ్‌కానిస్టేబుళ్లు శంకర్‌నాయక్, పద్మనాభం, కానిస్టేబుళ్లు సుధీర్‌కుమార్, మధుప్రసాద్‌లు పాల్గొన్నారు.

# భూమా శోభానాగిరెడ్డికి మంచు మనోజ్ దంపతుల ఘన నివాళి



**ఆళ్లగడ్డ, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డలోని భూమా ఘాట్‌లో స్వర్గీయ భూమా శోభానాగిరెడ్డి 56వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సోమవారం హీరో మంచు మనోజ్, భూమా మౌనిక దంపతులు భూమా శోభానాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. మంచు మనోజ్ దంపతులను చూసేందుకు ప్రజలు, అభిమానులు భారీగా తరలివచ్చారు.

# ఘనంగా భూమా శోభానాగిరెడ్డి జయంతి వేడుకలు



**ఆళ్లగడ్డ, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ భూమా శోభానాగిరెడ్డి 56వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆళ్లగడ్డలోని భూమా ఘాట్‌లో శోభానాగిరెడ్డి చిత్రపటానికి ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ, భార్గవ్‌రామ్, ఆళ్లగడ్డ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డిలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం భూమా శోభానాగిరెడ్డి జయంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్, సూపర్ సిక్స్ టెన్నిస్ టోర్నమెంట్ విజేతలకు యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

# నాటుసారా బట్టీలను ద్వంశం చేసిన ఎక్సైజ్ సిఐ కిషోర్‌కుమార్

: 1300ల లీటర్ల బెల్లం ఊట ద ్వంశం
: నాటుసారా నిర్మూలనపై దాడులు కొనసాగిస్తాం



**ఆత్మకూరు,డిసెంబర్16,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో అక్రమంగా నాటుసారా తయారి కేంద్రాలు ఏర్పాటు చేసుకోని సారా అక్రమ అమ్మకాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని ఆత్మకూరు ఎక్సైజ్ సిఐ కిషోర్‌కుమార్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని ఆత్మకూరు భవనాశి వంక అటవీ ప్రాంతంలో నాటుసారా తయారికి సిద్ధంగా ఉంచిన 1300ల లీటర్ల బెల్లం ఊట ద్వంశం చేసి సారా తయారికి సిద్దంగా ఉన్న బట్టీని ద్వంశం చేసిన్నట్లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరిడెంట్ ఎస్.రవీకుమార్, జిల్లా అసిస్టేంట్ సూపరిడెంట్ వి.రాముడు ఆదేశాల మేరకు నాటుసారా స్థావరాలను గుర్తించి దాడులు కొనసాగించే విదంగా చొరవ తీసుకున్నామన్నారు. నాటుసారా నిర్మూలనపై ఎక్సైజ్‌శాఖ ముందుంటుందని వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా విక్రయాలు నాటుసారా తయారి చేసే సమాచారం ప్రజలు ఇవ్వాలని పత్రిక ముఖంగా తెలిపారు. అధికారులకు సంప్రదించాల్సిన 9440902585, 9177299067, 8328304447 నెంబరులకు సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వివరించారు. ఈ దాడులో ఆత్మకూరు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు వీరాస్వామి, పి.జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.



# అటోలకు నెంబరు ద్వారా సులభంగా అటోను గుర్తుపట్టావచ్చు

**నంద్యాల,డిశంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి**



నంద్యాలో ఉన్న అటోలకు ప్రత్యేక నెంబర్లు ఇవ్వడముతో ప్రయాణికులు అటోరు సులభంగా గర్తుపట్టడానికి వీలు కలుగుతుందని ట్రాపిక్ సిఐ మల్లికార్జునగుప్తా చెప్పారు. జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్ రానా, డియస్‌పి శ్రీనివాసరెడ్డి అదేశాల మేరకు సోమవారము నంద్యాల పట్టణంలోని ఉన్న అటోకు ప్రత్యేక నెంబర్లను సిఐ మల్లికార్జు నగుప్తా అందించారు. ఈసందర ్భముగా అయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాద నివారణ అవగామణ అటోరిక్షాలకు ప్రత్యేమైన ట్రాపిక్ పియస్ నంబర్లను కేటాయించడము వాటిని సులువుగా గుర్తు పట్టే అవకాశము ఉంటుందన్నారు. ప్రయాణికుల సౌకర్యము పెంచడము మరియు ట్రాపిక్ క్రమశిక్షణను ప్రోత్సహించ డము దీని ప్రదాన ఉద్దేశ్యమని చెప్పారు. అటోను సులువుగా గుర్తు పట్టడమే కాకుండా అదనముగా ఈ విదానము ద్వారా అదికారులు వాహణాల పత్రాలు సరిగా వున్నవి అని నిర్దారించు కోవచ్చు అన్నారు.ఇది అటో డ్రైవర్లలో బాద్యతను పెంపొందిస్తుందన్నారు. వాహనాల పర్యవేక్షణను మెరుగు పరుస్తుందని ఈ డేటా ను మూడు సంవత్సరాల పాటు సంరక్షించబడుతుందన్నారు. భవిషత్తులో నమోదు చేమబడని వాహనాలకు నంబర్లు కేటాయించే బాగంగా అటో డ్రైవర్లకు మోటారు వాహనాల చట్టం (యంవీ చట్టం) యొక్క నియమాలు మరియు నిబందనలపై అవగాహణ కల్పిస్తున్నామన్నారుఎ.అలాగే ట్రాపిక్ నిబందనలను ఉల్లంఘిస్తే కఠినమైన జరిమానాలు విదించబడతాయని హెచ్చరిస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమం నంద్యాల పోలీసుల ద్వారా రోడ్డు ప్రమాద నివారణను మెరుగుపరచడము మరియు పట్టణంలో క్రమశిక్షణ గల ట్రాపిక వాతావరణన్ని పెపొందించడములో ఒక ముందుడుగుగా నిలుస్తుందని చెప్పారు.

# స్వచ్ఛభారత్ డంపుయార్డు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బొగ్గుల



**కర్నూలు రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** దిన్నెదేవరపాడు పంచాయితీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీ నందు స్వచ్ఛభారత్ డంపుయార్డ్ ఎస్‌డబ్ల్యు పి సిను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. దిన్నెదేవరపాడు సర్పంచ్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఎస్‌డబ్ల్యుపిసి (స్వచ్ఛభారత్ డంప్‌యార్డు) నూతన షెడ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తడిచెత్త, పొడి చెత్తను వేరుచేసి సంపద సృష్టించి ఎరువులు తయారుచేయడం జరుగుతుందన్నారు. ఈఎరువుల ద్వారా నాణ్యమైన పంటలు పండించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు ఎంపీడిఓ జి రఘునాథ్, కర్నూలు ఈఓఆర్డి కెఅనురాధ, పంచాయితీ కార్యదర్శి జాకీర్ వుశేన్, టిడిపి మండల నాయకులు మోహన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి



**ఆదోని,డిసెంబరు 16,ప్రభాతవార్త :** ప్రజాసమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్ కార ్యక్రమంలో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సంతృప్తి పరిచేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలనాధికారి కె వసుంధర్,డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్లు శ్రీనివాసరాజు,వేణు సూర్య,గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూ ్యటివ్ ఇంజనీర్ రవికుమార్,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చేతన్ ప్రియ,ఆర్‌అండ్‌బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# సిఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- ఆలూరు తెదేపా ఇంచార్జ వీరభద్రగౌడ్



**ఆలూరు,డిసెంబరు 16,ప్రభాతవార్త** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆలూరు తెదేపా ఇంచార్జ వీరభద్రగౌడ్ అన్నారు. సోమవారం ఆలూరు మండల కేంద్రంలో చెరువులో వెలసిన గుడికల్లు అలీపీర స్వామిని ఇంచార్జ్ వీరభద్రగౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడికల్లు అలిపిర స్వామి దేవాలయ నిర్వాహకులు, భక్తాదుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన వీరభద్రగౌడ్‌కు అలిపిర స్వామి వారి ఆశీస్సులు,తీర్థప్రసాదాలు అందచేశారు. ప్రతి నెల పౌర్ణమికి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాలేసాబ్, రామదుర్గం గౌస్,గురుస్వామి,షేక్షావలి, నరసన్న, మొలగవల్లి కిష్టప్ప,అరికెర రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక డిఎస్ఏ అవుట్డోర్ స్టేడియంలో.. ఎంపిక పోటీలు

**కర్నూలు హాస్పిటల్ , డిసెంబర్ 16, ప్రభాతవార్త:** మంగళవారం నాడు స్థానిక డిఎస్ఏ అవుట్డోర్ స్టేడియంలో వెయిట్ లిఫ్టింగ్ హాల్ నందు పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని అండర్ 19 అధ్యక్షులు వై పరమేశ్వర్ రెడ్డి గారు పేర్కొన్నారు ఈ సందర్భంగా కార్యదర్శి హర్షవర్ధన్ ఇక్కడ ఎంపిక చేయబడిన క్రీడాకారులు విజయవాడలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు ఆసక్తిగల జూనియర్ కళాశాల క్రీడాకారులు నంద్యాల మరియు కర్నూలు క్రీడాకారులు ఎంపికలో పాల్గొనవలసినదిగా నంద్యాల డి ఐ ఈ ఓ ఉమ్మడి జిల్లాలు పాల్గొనవలసిందిగా మేడం సునీత గారు పేర్కొన్నారు కావున 17వ తారీకు ఉదయం 10 గంటలకు కర్నూల్ అవుట్డోర్ స్టేడియంలో రిపోర్ట్ చేయవలెను

# రెవెన్యూ డివిజన్‌లో ఖాళీగా ఉన్న రేషన్ డీలరులకు ధరఖాస్తు చేసుకోండి

: ఈనెల 16నుంచి 23వతేది వరకు ధరఖాస్తుల స్వీకరణ
: ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్ ఉతీర్ణత తప్పనిసరి
: 18 నుంచి 40 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న అభ్యర్థులు ధరఖాస్తు



**ఆత్మకూరు, డిసెంబర్16, ప్రభాతవార్త:** రెవెన్యూశాఖ డివిజన్ పరిధిలో కొత్తపల్లి, మిడ్తూరు, నందికొట్కూరు, పగిడ్యాల, శ్రీశైలం, జూపా దుబంగ్లా, ఆత్మ కూరు, వెలుగోడు మండ లాల పరిధిలో ఖాళీగా ఉన్న రేషన్ డీలరుల పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల కావడం జరిగిందని ఆత్మకూరు రెవెనూ ్య డివిజనల్‌శాఖ అధికారిణి నాగజ్యోతి సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 16వతేది నుంచి 23వతేది సాయంత్రం 5గంటల వరకు అర్హులైన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తామని వివరించారు. దరఖాస్తు చేసుకోవాల్సిన అభ్యర్థులు మండల తహశీల్దార్ కార్యాలయాలో దరఖాస్తు పారమ్‌లు అందుబాటులో ఉంచామని తెలియజేశారు. విద్యార్థతలు తప్పని సరిగ్గా ఇంటర్ పాస్ లేక పేయిల్ అయిన వారైన దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 40




సంవత్సరాలు ఉండాలన్నారు. అభ్యర్థులు 3 పాసుపోటోలు, ధరఖాస్తుతో పాటు జత పర్చాలన్నారు. దరఖాస్తులు పరిశీలన చేసిన తర్వాత అర్హులైన అభ్యర్థులకు హాల్‌టికెట్స్ తమ చిరునామలకు పంపించి ఈ నెల 29వతేదిన ఆత్మకూరు పట్టణంలో ఉదయం 11గంటలకు వ్రాత పరీక్ష నిర్వహిస్తామని తెలియజేశారు. ఖాళీగా ఉన్న మండలాలో రేషన్ డీలరులకు దరఖాస్తు చేసుకునే విదంగా అర్హులైన అభ్యర్థులు ముందుకు రావాలని పత్రిక ముఖంగా తెలిపారు.